భారత ప్రభుత్వము
శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ
(శాసన నిర్మాణ విభాగము)

(C)

सत्यमेव जयते

# సాధారణ ఖండముల చట్టము, 1897

(1897 లోని 10వ చట్టము)

*[1 జూన్, 1991న ఉన్నట్లుగా]*

# The General Clauses Act, 1897

**(Act 10 of 1897)**

*[As on 1st June, 1991]*

భారత ప్రభుత్వము తరఫున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే ప్రభుత్వ కేంద్ర ముద్రణాలయము,
హైదరాబాదునందు ముద్రించి ప్రచురించబడినది.
1991

# అవతారిక

ఈ ముద్రణలో 1 జూన్, 1991న ఉన్నట్లుగా ది జనరల్ క్లాజెస్ యాక్ట్, 1897 (1897 లో 10వ చట్టము) యొక్క ప్రాధికృత తెలుగు పాఠము కలదు. ఈ పాఠమును 26 ఆగష్టు, 1991 తేదీగల భారత రాజపత్రము, అసాధారణ భాగము XVI అనుభాగము 1, సంఖ్య 6, సంపుటము 6లో 437 నుండి 451 వరకుగల పుటలలో ప్రచురించడమైనది.

ఈ తెలుగు పాఠమును, రాష్ట్రపతి ప్రాధికారము ననుసరించి ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద ప్రచురించడమైనది. అట్లు ప్రచురించినమీదట, ఈ అనువాదము ఆ చట్టమునకు ప్రాధికృత తెలుగు పాఠమైనది.

న్యూఢిల్లీ,
తేదీ: 31 ఆగష్టు, 1991.

వి.యస్. రమాదేవి,
కార్యదర్శి, భారత ప్రభుత్వము.

# PREFACE

This edition of The General Clauses Act, 1897 (Act 10 of 1897) as on 1st June, 1991 contains the authoritative Text of that Act in Telugu which was published in the Gazette of India, Extraordinary Part XVI, Section 1, No. 6, Vol. 6, dated 26th August, 1991 on pages from 437 to 451.

This Telugu text was published under the authority of the President under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973, and on such publication it became the authoritative text of that Act in Telugu.

New Delhi,
Dated: 31st August, 1991.

**V.S. RAMA DEVI,**
Secretary to Govt. of India .

# సాధారణ ఖండముల చట్టము, 1897.

## పరిచ్ఛేదక్రమము


| పరిచ్ఛేదము | | పుట |
|---|---|---|
| | **ప్రారంభిక.** | |
| 1. | సంగ్రహనామము. | .. 1 |
| 2. | x x x x x x x x | .. 1 |
| | **సాధారణ నిర్వచనములు.** | |
| 3. | నిర్వచనములు. | .. 1 |
| 4. | పూర్వపు అనుశాసనములకు పైన చెప్పిన నిర్వచనముల వర్తింపు. | .. 9 |
| 4–ఏ. | భారతీయ శాసనములకు కొన్ని నిర్వచనముల వర్తింపు. | .. 9 |
| | **అన్వయమును గూర్చిన సాధారణ నియమావళి.** | |
| 5. | అనుశాసనములు అమలులోనికి వచ్చుట. | .. 9 |
| 5–ఏ. | x x x x x x x x | .. 10 |
| 6. | రద్దుచేయుట వలన ప్రభావము. | .. 10 |
| 6–ఏ. | చట్టములోగాని వినియమములోగాని పాఠమును సవరించు చట్టముయొక్క రద్దు. | .. 10 |
| 7. | రద్దైన అనుశాసనముల పునరుద్ధరణ. | .. 10 |
| 8. | రద్దుచేయబడిన అనుశాసనములను గూర్చిన నిర్దేశముల అన్వయము. | . 11 |
| 9. | కాలావధి ప్రారంభము, మరియు ముగింపు. | .. 11 |
| 10. | కాలముయొక్క సంగణన. | .. 11 |
| 11. | దూరముల కొలత. | .. 11 |
| 12. | అనుశాసనములలోని సుంకమును ఆనుపాతికముగా విధించుట. | .. 11 |
| 13. | లింగము మరియు సంఖ్య. | .. 12 |
| 13–ఏ. | x x x x x x x x | .. 12 |
| | **అధికారములు మరియు కృత్యకారులు (ఫంక్షనరీలు).** | |
| 14. | ఒసగబడిన అధికారములను ఆయా సమయములందు వినియోగింపవలసియుండుట. | .. 12 |
| 15. | నియమించు అధికారమునందు పదవీరీత్యా నియమించు అధికారము చేరియుండుట. | .. 12 |
| 16. | నియమించు అధికారమునందు సస్పెండుచేయు, లేక బర్తరఫుచేయు అధికారము చేరియుండుట. | .. 12 |
| 17. | కృత్యకారుల (ఫంక్షనరీల) ప్రతిస్థాపన. | .. 12 |
| 18. | ఉత్తరాధికారులు. | .. 12 |
| 19. | కార్యాలయ ముఖ్యాధికారులు, అధీనస్థులు. | .. 13 |
| | **అనుశాసనముల క్రింద చేయబడిన ఉత్తరువులు, నియమములు మొదలగు వాటిని గూర్చిన నిబంధనలు.** | |
| 20. | అనుశాసనముల క్రింద జారీచేయబడిన ఉత్తరువులు మొదలగు వాటి అన్వయము. | .. 13 |
| 21. | అధిసూచనలను, ఉత్తరువులను, నియమములను, లేక ఉపవిధులను జారీచేయు అధికారమునందు వాటిలో ఏదేని చేర్చు, వాటిని సవరించు, మార్పుచేయు, లేక రద్దుచేయు అధికారము చేరియుండుట. | .. 13 |

| పరిచ్ఛేదము | | పుట |
|---|---|---|
| 22. అనుశాసనము చేయుటకును, అది ప్రారంభమగుటకును గల మధ్యకాలములో నియమములను, లేక ఉపవిధులను చేయుట మరియు ఉత్తరువులను జారీచేయుట. | .. | 13 |
| 23. ముందుగ ప్రచురించిన పిమ్మట నియమములను లేక ఉపవిధులను చేయుటకు వర్తింపదగిన నిబంధనలు. | .. | 13 |
| 24. రద్దుచేసి మరల శాసనము చేయబడిన అనుశాసనముల క్రింద జారీచేయబడిన ఉత్తరువులు మొదలగు వాటి కొనసాగింపు. | .. | 14 |

## వివిధములు.

| | | |
|---|---|---|
| 25. జుర్మానాల వసూలు. | .. | 14 |
| 26. రెండు లేక అంతకెక్కువ అనుశాసనముల క్రింద శిక్షింపబడదగిన అపరాధములను గూర్చిన నిబంధన. | .. | 14 |
| 27. "తపాల ద్వారా తామీలు" అను దానికి అర్థము. | .. | 15 |
| 28. అనుశాసనములను పేర్కొనుట. | .. | 15 |
| 29. పూర్వ అనుశాసనముల, నియమముల, మరియు ఉపవిధుల వ్యావృత్తి. | .. | 15 |
| 30. అధ్యాదేశములకు చట్టముయొక్క వర్తింపు. | .. | 15 |
| 30-ఏ. x x x x x x x x | .. | 15 |
| 31. x x x x x x x x | .. | 15 |
| అనుసూచి – x x x x x x x x | | |

# సాధారణ ఖండముల చట్టము, 1897.

## (1897 లోని 10వ చట్టము)

(11 మార్చి, 1897)

**సాధారణ ఖండముల చట్టము, 1868 మరియు 1887లను ఏకీకరించుటకును విస్తరింపజేయుటకును అయిన చట్టము.**

సాధారణ ఖండముల చట్టము, 1868 మరియు 1887లను ఏకీకరించి విస్తరింపచేయుట ఉపయుక్తమైనందున ఇందుమూలముగా ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:– 1868లో 1; 1887లో 1

### ప్రారంభిక.

1. (1) ఈ చట్టమును సాధారణ ఖండముల చట్టము, 1897 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము.

(2) x x x x x x x x x x

2. x x x x x x x x x x x

### సాధారణ నిర్వచనములు.

3. ఈ చట్టములోను, ఈ చట్టము ప్రారంభమైన తరువాత చేయబడిన అన్ని కేంద్ర చట్టములలోను, వినియమములలోను, విషయగతమైన లేక, సందర్భగతమైన వైరుధ్యమేదేని ఉన్ననే తప్ప,– నిర్వచనములు.

(1) "దుష్ప్రేరణచేయు" అనునది దాని వ్యాకరణ రూపాంతరములతోను సజాతీయ పదములతోను, భారత శిక్షాస్మృతిలో దానికి ఏ అర్థముకలదో అదే అర్థమును కలిగియుండును; 1860లో 45

(2) ఒక అపరాధమునకు లేక సివిలు దోషమునకు సంబంధించి ప్రయోగింపబడినపుడు "కార్యము" అను పదపరిధియందు కార్యముల పరంపర చేరియుండును; మరియు చేయబడిన కార్యములను నిర్దేశించు పదములు కార్యలోపములు శాసన విరుద్ధమైన వాటికి కూడ విస్తరించును;

(3) "అఫిడవిట్టు" అను పదపరిధియందు ప్రమాణము చేయుటకు బదులు ప్రతిజ్ఞ లేక ప్రఖ్యానము చేయుటకు శాసనానుమతిగల వ్యక్తుల విషయములో ప్రతిజ్ఞ మరియు ప్రఖ్యానము చేరియుండును;

(4) "బారిస్టరు" అనగా ఇంగ్లాండు లేక ఐర్లాండుయొక్క బారిస్టరు అని లేక స్కాట్లాండులోని ఫాకల్టీ ఆఫ్ అడ్వకేట్సు యొక్క సభ్యుడు అని అర్థము;

(5) "బ్రిటిష్ ఇండియా" అనగా ఇండియా ప్రభుత్వ చట్టము, 1935 లోని భాగము 3 యొక్క ప్రారంభమునకు పూర్వపు కాలము విషయమున సమ్రాట్టు యొక్క అధినివేశములలో చేరియుండి, తత్సమయమున ఇండియా గవర్నర్ జనరలు ద్వారాగాని, ఇండియా గవర్నర్ జనరలునకు అధీనస్థుడైన ఎవరేని గవర్నరు ద్వారాగాని లేక అధికారి ద్వారాగాని సమ్రాట్టుచే పరిపాలించబడుచుండిన అన్ని రాజ్యక్షేత్రములు మరియు స్థలములు అనియు, ఆ తేదీ తరువాతిదియును భారతదేశ అధినివేశ స్థాపన తేదీకి పూర్వపుదియునగు ఏదేని కాలము విషయమున తత్సమయమున గవర్నర్ల ప్రావిన్సులలోను ముఖ్య కమీషనర్ల ప్రావిన్సులలోనుచేరియున్న అన్ని రాజ్యక్షేత్రములు అనియు అర్థము; అయితే ఇండియా ప్రభుత్వ చట్టము, 1935 లోని భాగము 3 యొక్క ప్రారంభమునకు పూర్వము పాస్చేయబడిన లేక చేయబడిన ఇండియా శాసనములలో బ్రిటీష్ ఇండియాను గూర్చిన నిర్దేశమునందు బేరారును గూర్చిన నిర్దేశము చేరియుండదు;

(6) "బ్రిటిష్ స్వాధీన క్షేత్రము" అనగా యునైటెడ్ కింగ్డము మినహా, సామ్రాజ్యముయొక్క అధినివేశములలోని ఏ భాగమైనను అని అర్థము; ఆ అధినివేశ భాగములు కేంద్ర శాసనమండలి మరియు స్థానిక శాసనమండలి-రెంటి క్రిందను ఉన్నచో, కేంద్ర శాసనమండలి క్రిందనున్న భాగములన్నియు, ఈ నిర్వచనము నిమిత్తము ఒకే బ్రిటిష్ స్వాధీన క్షేత్రముగా భావించబడవలెను;

(7) "కేంద్ర చట్టము" అనగా పార్లమెంటు యొక్క చట్టము అని అర్థము మరియు ఈ పదపరిధియందు-

(ఏ) సంవిధాన ప్రారంభమునకు పూర్వము అధినివేశ శాసనమండలి లేక ఇండియా శాసనమండలి పాస్ చేసిన చట్టము, మరియు

(బీ) అట్టి ప్రారంభమునకు పూర్వము గవర్నర్ జనరల్ ఇన్ కౌన్సిలు, లేక శాసన నిర్మాణ హోదాలో వ్యవహరించుచు గవర్నర్ జనరలు చేసిన చట్టము

చేరియుండును;

(8) "కేంద్ర ప్రభుత్వము" అనగా-

(ఏ) సంవిధాన ప్రారంభమునకు పూర్వము చేయబడిన దానికి దేనికి సంబంధించియైనను, సందర్భానుసారముగా, గవర్నర్ జనరల్ అని లేక గవర్నర్ జనరల్ ఇన్ కౌన్సిల్ అని అర్థము; మరియు ఈ పదపరిధియందు-

(i) ఇండియా ప్రభుత్వ చట్టము, 1935 లోని 124వ పరిచ్ఛేదపు ఉప పరిచ్ఛేదము (1) క్రింద, ఏదేని ప్రావిన్సుయొక్క ప్రభుత్వమునకు అప్పగించబడిన కృత్యములకు సంబంధించి, ఆ ఉపపరిచ్ఛేదము క్రింద దానికి ఈయబడిన ప్రాధికార పరిధిలో వ్యవహరించు ప్రొవిన్షియల్ ప్రభుత్వము;

(ii) ఏదేని ముఖ్య కమీషనరు ప్రావిన్సుయొక్క పరిపాలనకు సంబంధించి, సదరు చట్టములోని 94వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (3) క్రింద అతనికి ఈయబడిన ప్రాధికార పరిధిలో వ్యవహరించు ముఖ్య కమీషనరు

చేరియుండును; మరియు

(బీ) సంవిధాన ప్రారంభమునకు పిమ్మట చేయబడిన లేక చేయబడవలసిన దానికి దేనికి సంబంధించియైనను రాష్ట్రపతి అని అర్థము; మరియు ఈ పదపరిధి యందు-

(i) సంవిధానము యొక్క 258వ అనుచ్ఛేదపు ఖండము (1) క్రింద, ఏదేని రాజ్యప్రభుత్వమునకు అప్పగించబడిన కృత్యములకు సంబంధించి, ఆ ఖండము క్రింద దానికి ఈయబడిన ప్రాధికార పరిధిలో వ్యవహరించు రాజ్య ప్రభుత్వము;

(ii) సంవిధాన (ఏడవ సవరణ) చట్టము, 1956 యొక్క ప్రారంభము నకు పూర్వము భాగము 'సి' రాజ్యము యొక్క పాలనకు సంబంధించి, సందర్భాను సారముగా సంవిధానము యొక్క 239వ అనుచ్ఛేదము క్రింద, లేక 243వ అనుచ్ఛేదము క్రింద తమకు ఈయబడిన ప్రాధికార పరిధిలో వ్యవహరించు ముఖ్య కమీషనరు, లెఫ్టినెంట్ గవర్నరు, పొరుగు రాజ్యముయొక్క ప్రభుత్వము లేక ఇతర ప్రాధికారి; మరియు

(iii) ఏదేని సంఘ రాజ్యక్షేత్రముయొక్క పాలనకు సంబంధించి, సంవిధానముయొక్క 239వ అనుచ్ఛేదము క్రింద తనకు ఈయబడిన ప్రాధికార పరిధిలో వ్యవహరించునట్టి ఆ సంఘ రాజ్యక్షేత్ర పాలకుడు

చేరియుండును;

(9) "అధ్యాయము" అనగా ఆ పదము వచ్చునట్టి చట్టములోని లేక వినియమములోని అధ్యాయము అని అర్థము;

(10) "ముఖ్య నియంత్రక రెవిన్యూ ప్రాధికారి" లేక "ముఖ్య రెవిన్యూ ప్రాధికారి" అనగా-

(ఏ) రెవిన్యూ బోర్డు ఉన్నట్టి రాజ్యములో ఆ బోర్డు అనియు;

(బీ) రెవిన్యూ కమీషనరు ఉన్నట్టి రాజ్యములో ఆ కమీషనరు అనియు;

(సీ) పంజాబులో విత్తీయ కమీషనరు అనియు; మరియు

(డీ) ఇతర చోట్ల, సంవిధానముయొక్క ఏడవ అనుసూచిలోని సూచి-1లో పేర్కొనబడిన విషయములకు సంబంధించి కేంద్ర ప్రభుత్వము మరియు ఇతర విషయములకు సంబంధించి రాజ్యప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా నియమించు ప్రాధికారి అనియు

అర్థము;

(11) "కలెక్టరు" అనగా ప్రెసిడెన్సీ పట్టణములో సందర్భానుసారముగా కలకత్తా, మదరాసు లేక బొంబాయియొక్క కలెక్టరు అనియు, ఇతర చోట్ల ఒక జిల్లాయొక్క రెవిన్యూ పరిపాలనాబాధ్యతగల ముఖ్య అధికారి అనియు అర్థము;

(12) "కాలనీ" అనగా-

(ఏ) ఇండియా ప్రభుత్వ చట్టము, 1935 లోని భాగము 3 యొక్క ప్రారంభమునకు పిమ్మట చేయబడిన ఏ కేంద్ర చట్టములోనైనను, బ్రిటీషు దీవులు, భారత మరియు పాకిస్తాను అధినివేశములు (మరియు ఆ అధినివేశముల స్థాపనకు పూర్వము బ్రిటీషు ఇండియా) వెస్టు మినిస్టరు అధిశాసనము, 1931లో నిర్వచింపబడినట్టి ఏదేని అధినివేశము, సదరు ఏవేని అధినివేశములలో భాగముగా నుండు ఏదేని ప్రావిన్సు లేక రాజ్యము, మరియు బ్రిటీషు బర్మా - ఇవి మినహా సమ్రాట్టు అధినివేశములలోని ఏదైన భాగము అనియు; మరియు

(బీ) సదరు చట్టములోని భాగము, 3 యొక్క ప్రారంభమునకు పూర్వము చేయబడిన ఏ కేంద్ర చట్టములోనైనను బ్రిటీషు దీవులు మరియు బ్రిటీషు ఇండియా మినహా, సమ్రాట్టు అధినివేశములలోని ఏదైన భాగము అనియు అర్థము;

మరియు ఈ రెండు సందర్భములలో దేనియందైనను, ఆ అధినివేశ భాగములు కేంద్ర శాసనమండలి మరియు స్థానిక శాసనమండలి-రెంటి క్రిందను ఉన్నచో, కేంద్ర శాసనమండలి క్రిందనున్న భాగములన్నియు ఈ నిర్వచనము నిమిత్తము ఒకే కాలనీగా భావింపబడవలెను;

(13) "ప్రారంభము" అనగా, ఒక చట్టమునకు లేక వినియమమునకు సంబంధించి ప్రయోగించినపుడు, ఆ చట్టము లేక వినియమము అమలులోనికి వచ్చు దినము అని అర్థము;

(14) "కమీషనరు" అనగా ఒక డివిజను యొక్క రెవిన్యూ పరిపాలనాబాధ్యతగల ముఖ్య అధికారి అని అర్థము;

(15) "సంవిధానము" అనగా భారత సంవిధానము అని అర్థము;

(16) "కాన్సలరు ఆఫీసరు" అను పదపరిధియందు, కాన్సల్-జనరల్, కాన్సల్, వైస్-కాన్సల్, కాన్సలరు -ఏజెంటు, ప్రొ-కాన్సల్ మరియు తత్సమయమున కాన్సల్ జనరలు యొక్క, కాన్సల్‌యొక్క, వైస్-కాన్సల్‌యొక్క లేక కాన్సలరు ఏజెంటు యొక్క కర్తవ్యములను నిర్వర్తించుటకు ప్రాధికారమొసగబడిన ఏ వ్యక్తియైనను చేరియుండును;

(17) "జిల్లా న్యాయాధీశుడు" అనగా ఆరంభిక అధికారితగల ప్రధాన సివిలు న్యాయస్థానపు న్యాయాధీశుడు అని అర్థము, కాని ఈ పదపరిధియందు తనకుగల సాధారణ, లేక అసాధారణ ఆరంభిక సివిలు అధికారితను వినియోగించు ఉన్నత న్యాయస్థానము చేరియుండదు;

(18) "దస్తావేజు" అను పదపరిధియందు ఏదేని విషయమును రికార్డుచేయు నిమిత్తము ఉపయోగించుటకు ఉద్దేశింపబడిన, లేక ఉపయోగింపబడదగిన అక్షరముల, అంకెల, లేక గుర్తుల ద్వారా గాని వాటిలో ఒకటి కంటె ఎక్కువ పద్ధతుల ద్వారా గాని ఏ పదార్థముపైనైనను వ్రాయబడిన, లేక తెలుపబడిన లేక వివరింపబడిన ఏదేని విషయము చేరియుండును;

(19) "అనుశాసనము" అను పదపరిధియందు (ఇటు పిమ్మట ఇందు నిర్వచింపబడినట్లు) ఏదేని వినియమము, మరియు బెంగాల్, మదరాసు లేక బొంబాయి కోడ్‌యొక్క ఏదేని వినియమము చేరియుండును; మరియు ఏదేని చట్టములో లేక, పైన చెప్పబడినట్టి ఏదేని వినియమములో గల ఏదేని నిబంధన కూడ చేరియుండును;

(20) "తండ్రి" అను పదపరిధియందు ఎవరి వైయక్తిక శాసనము దత్తతను అనుమతించునో ఆ వ్యక్తి విషయమున, దత్తు తండ్రి చేరియుండును;

(21) "విత్తీయ సంవత్సరము" అనగా ఏప్రిల్ మొదటి దినముతో ప్రారంభమగు సంవత్సరము అని అర్థము;

(22) ఏ పనినైనను, వాస్తవముగా నిజాయితీతో చేసినయెడల దానిని అజాగ్రత్తతో చేసినను చేయకున్నను "సద్భావము"తో చేసినట్లు భావించవలెను;

(23) "ప్రభుత్వము" లేక "ఆ ప్రభుత్వము" అను పదపరిధియందు కేంద్ర ప్రభుత్వము మరియు ఏదేని రాజ్యప్రభుత్వము, రెండును చేరియుండును;

(24) "ప్రభుత్వ *ప్రతిభూతులు" అనగా కేంద్ర ప్రభుత్వము యొక్క, లేక ఏదేని రాజ్యప్రభుత్వము యొక్క ప్రతిభూతులు అని అర్థము; కాని సంవిధాన ప్రారంభమునకు పూర్వము చేయబడిన ఏదేని చట్టములో లేక వినియమములో, అందు ఏదేని భాగము 'బి' రాజ్యప్రభుత్వముయొక్క ప్రతిభూతులు చేరియుండవు;

(25) "ఉన్నత న్యాయస్థానము" అనగా సివిలు చర్యలకు సంబంధించి ప్రయోగింపబడినపుడు, ఆ పదమును కలిగిన చట్టము లేక వినియమము అమలునందున్నట్టి భారతదేశపు భాగములోని (సర్వోన్నత న్యాయస్థానముగాక) అత్యున్నత సివిల్ అపీలు న్యాయస్థానము అని అర్థము;

(26) "స్థిరాస్తి" అను పదపరిధియందు భూమి, భూమినుండి లభించు మేలు, భూబద్ధమైయున్న లేక భూబద్ధమైయున్న దానికి దేనికైనను శాశ్వతముగా బిగించబడియున్న వస్తువులు చేరియుండును;

(27) "కారావాసము" అనగా భారత శిక్షాస్మృతిలో నిర్వచింపబడినట్టి రెంటిలో ఒక రకపు కారావాసము అని అర్థము;

(28) "భారతదేశము" అనగా-

*సెక్యూరిటీలు.

(ఏ) భారతదేశ అధినివేశ స్థాపనకు పూర్వపు ఏ కాలము విషయములోనైనను అప్పటికి సమ్రాట్టు మహాధిపత్యము క్రింద ఉండిన దేశీయ రాజ్యాధీశుల రాజ్య క్షేత్రములు, అట్టి దేశీయ రాజ్యాధీశుని మహాధిపత్యము క్రింద ఉండిన అన్ని రాజ్యక్షేత్రములు మరియు జనజాతి ప్రాంతములు చేరిన బ్రిటిష్ ఇండియా అనియు;

(బీ) భారతదేశ అధినివేశ స్థాపనకు పిమ్మట మరియు సంవిధాన ప్రారంభము నకు పూర్వపు ఏ కాలము విషయములోనైనను, తత్సమయమున ఆ అధినివేశ రాజ్యము నందు చేరియుండిన అన్ని రాజ్యక్షేత్రములు అనియు; మరియు

(సీ) సంవిధాన ప్రారంభమునకు పిమ్మట ఏ కాలము విషయములోనైనను, తత్సమయమున భారతదేశ రాజ్యక్షేత్రమునందు చేరియున్న అన్ని రాజ్యక్షేత్రములు అనియు

అర్థము;

(29) "భారతీయ శాసనము" అనగా సంవిధాన ప్రారంభమునకు పూర్వము భారతదేశముయొక్క ఏదేని ప్రావిన్సులో గాని అందలి భాగములోగాని శాసనమువలె అమలులో నుండి ఆ తరువాత ఏదేని భాగము 'ఏ' రాజ్యములో, లేక, భాగము 'సీ' రాజ్యములో, లేక అందలి భాగములో శాసనమువలె అమలులోనున్నట్టి ఏదేని చట్టము, అధ్యాదేశము, వినియమము, నియమము, ఉత్తరువు, ఉపవిధి, లేక ఇతర పత్రము అని అర్థము; కాని ఈ పదపరిధియందు యునైటెడ్ కింగ్డమ్‌యొక్క పార్లమెంటు చేసిన, ఏ చట్టముగాని, అట్టి చట్టము క్రింద చేయబడిన ఏదేని కౌన్సిలు ఉత్తరువు, నియమము లేక ఇతర పత్రముగాని చేరియుండవు;

(30) "ఇండియాలోని దేశీయ రాజ్యము" అనగా, రాజ్యముగా, ఎస్టేటుగా, జాగీరుగా పేర్కొనబడినను ఇతర విధముగా పేర్కొనబడినను సంవిధాన ప్రారంభమునకు పూర్వము కేంద్ర ప్రభుత్వముచే అట్టి రాజ్యముగా గుర్తింపబడినట్టి ఏదేని రాజ్య క్షేత్రము అని అర్థము;

(31) "స్థానిక ప్రాధికార సంస్థ" అనగా, పురపాలక కమిటీ, జిల్లా బోర్డు, ఓడరేవు కమీషనర్ల నికాయము, లేక శాసనరీత్యా హక్కు ఒసగబడిగాని, ప్రభుత్వముచే అప్పగింపబడిగాని ఒక పురపాలక లేక స్థానిక నిధిని నియంత్రించు లేక నిర్వహించు ఇతర ప్రాధికార సంస్థ అని అర్థము;

(32) "మేజిస్ట్రేటు" అను పదపరిధియందు తత్సమయమున అమలులోనున్న క్రిమినల్ ప్రక్రియా స్మృతి క్రింద మేజిస్ట్రేటుకుగల అధికారములన్నింటినైనను వాటిలో వేటినైనను వినియోగించు ప్రతి వ్యక్తియు చేరియుండును;

(33) "మాస్టరు" అనగా, ఒక ఓడకు సంబంధించి ప్రయోగింపబడినపుడు (పైలటు లేక హార్బర్ - మాస్టరు తప్ప) తత్సమయమున ఆ ఓడయొక్క నియంత్రణ లేక బాధ్యత కలిగియున్న ఏ వ్యక్తియైనను, అని అర్థము;

(34) "విలీన రాజ్యక్షేత్రములు" అనగా ఇండియా ప్రభుత్వ చట్టము, 1935 యొక్క 290-ఏ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ఉత్తరువు మూలమున సంవిధాన ప్రారంభమునకు అవ్యవహితపూర్వము గవర్నరుయొక్క ప్రావిన్సులో భాగమైయుండి నట్లుగా లేక ముఖ్య కమీషనరుయొక్క ప్రావిన్సు అయియుండినట్లుగా పరిపాలింపబడు చుండిన రాజ్యక్షేత్రములు అని అర్థము;

(35) "మాసము" అనగా బ్రిటిషు క్యాలెండరుననుసరించి గణింపబడిన మాసము అని అర్థము;

(36) "చరాస్తి" అనగా, స్థిరాస్తి తప్ప అన్ని విధములైన ఇతర ఆస్తి అని అర్థము;

(37) "ప్రమాణము" అను పదపరిధియందు ప్రమాణముచేయుటకు బదులు ప్రతిజ్ఞ లేక ప్రఖ్యానము చేయుటకు శాసనానుమతిగల వ్యక్తుల విషయములో ప్రతిజ్ఞ మరియు ప్రఖ్యానము చేరియుండును;

(38) "అపరాధము" అనగా తత్సమయమున అమలులోనున్న ఏదేని శాసనముచే శిక్షింపదగినదిగ చేయబడిన ఏదేని కార్యము లేక కార్యలోపము అని అర్థము;

(39) "అధికారిక రాజపత్రము" లేక "రాజపత్రము" అనగా భారత రాజపత్రము లేక ఒక రాజ్యముయొక్క రాజపత్రము అని అర్థము;

(40) "భాగము" అనగా ఆ పదము వచ్చునట్టి చట్టము, లేక వినియమములోని భాగము అని అర్థము;

(41) "భాగము 'ఏ' రాజ్యము" అనగా సంవిధాన (ఏడవ సవరణ) చట్టము, 1956కు పూర్వము అమలునందున్న సంవిధానముయొక్క ఒకటవ అనుసూచిలోని భాగము 'ఏ'లో తత్సమయమున నిర్దిష్టపరచబడిన రాజ్యము అని అర్థము; "భాగము 'బీ' రాజ్యము" అనగా ఆ అనుసూచిలోని భాగము 'బీ'లో తత్సమయమున నిర్దిష్టపరచబడిన రాజ్యము అని అర్థము; మరియు "భాగము 'సీ' రాజ్యము" అనగా ఆ అనుసూచిలోని భాగము 'సీ'లో తత్సమయమున నిర్దిష్టపరచబడిన రాజ్యము అనియు లేక సంవిధానముయొక్క 243వ అనుచ్ఛేదపు నిబంధనల క్రింద తత్సమయమున రాష్ట్రపతిచే పరిపాలింపబడుచుండిన రాజ్యక్షేత్రము అనియు అర్థము;

(42) "వ్యక్తి" అను పదపరిధియందు ఏదేని కంపెనీ, నిగమము (కార్పొరేషను)గా ఏర్పడినను ఏర్పడకున్నను వ్యక్తుల అసోసియేషను లేక నికాయము చేరియుండును;

(43) "రాజకీయ ఏజెంటు" అనగా–

(ఏ) భారతదేశము వెలుపలి ఏదేని రాజ్యక్షేత్రమునకు సంబంధించి, ఏ పేరుతో పిలువబడినను, ఆ రాజ్యక్షేత్రములో కేంద్ర ప్రభుత్వమునకు ప్రతినిధిగా నుండు ప్రధాన అధికారి అనియు; మరియు

(బీ) అట్టి పదమును కలిగిన చట్టము లేక వినియమము విస్తరించని భారతదేశములోని ఏదేని రాజ్యక్షేత్రమునకు సంబంధించి ఆ చట్టము లేక వినియమము క్రింద రాజకీయ ఏజెంటుయొక్క అధికారములన్నింటినిగాని వాటిలో వేటిన్నైనగాని వినియోగించుటకు కేంద్ర ప్రభుత్వముచే నియమించబడిన ఎవరేని అధికారి అనియు

అర్థము;

(44) "ప్రెసిడెన్సీ పట్టణము" అనగా సందర్భానుసారముగా కలకత్తా, మదరాసు లేక బొంబాయిలోని ఉన్నత న్యాయస్థానమునకు తత్సమయమునగల సాధారణ ఆరంభిక సివిలు అధికారితయొక్క స్థానిక హద్దులు అని అర్థము;

(45) "ప్రావిన్సు" అనగా ఒక ప్రెసిడెన్సీ, గవర్నరుయొక్క ప్రావిన్సు, లెఫ్టినెంట్ గవర్నరుయొక్క ప్రావిన్సు, లేక ముఖ్య కమీషనరుయొక్క ప్రావిన్సు అని అర్థము;

(46) "ప్రొవిన్షియల్ చట్టము" అనగా, ఇండియన్ కౌన్సిలుల చట్టములలో దేని క్రిందన్నైనను లేక ఇండియా ప్రభుత్వ చట్టము, 1915 క్రిందన్నైనను ఒక ప్రావిన్సుయొక్క గవర్నర్ ఇన్ కౌన్సిలు, లెఫ్టినెంట్ గవర్నర్ ఇన్ కౌన్సిలు, లేక చీఫ్ కమీషనర్ ఇన్ కౌన్సిలుచే చేయబడిన చట్టము అనియు లేక ఇండియా ప్రభుత్వ చట్టము క్రింద ఒక ప్రావిన్సుయొక్క స్థానిక శాసనమండలి లేక గవర్నరుచే చేయబడిన

చట్టము అనియు లేక ఇండియా ప్రభుత్వ చట్టము, 1935 క్రింద ఒక ప్రావిన్సు యొక్క ప్రొవిన్షియల్ శాసనమండలిచేగాని గవర్నరుచేగాని కూర్పు శాసన పరిషత్తుచే గాని చేయబడిన చట్టము అనియు అర్థము;

(47) "ప్రొవిన్షియల్ ప్రభుత్వము" అనగా, సంవిధాన ప్రారంభమునకు పూర్వము చేయబడిన దేని విషయములోనైనను, ప్రసక్తిలోనున్న ప్రావిన్సులో - సంబంధించిన కార్యపాలక ప్రభుత్వమును నిర్వహించుటకు ప్రాధికృతుడైన ప్రాధికారి లేక వ్యక్తి అని అర్థము;

(48) "పబ్లికు న్యూసెన్సు" అనగా భారత శిక్షాస్మృతిలో నిర్వచింపబడినట్టి 1860 పబ్లికు న్యూసెన్సు అని అర్థము;

(49) "రిజిస్ట్రీకృత" అనగా, ఒక దస్తావేజు విషయములో ప్రయోగించి నపుడు దస్తావేజులను రిజిస్ట్రరు చేయుటకై తత్సమయమున అమలులోనున్న శాసనము క్రింద భారతదేశములో రిజిస్టరు చేయబడినట్టి అని అర్థము;

(50) "వినియమము" అనగా సంవిధానముయొక్క 240వ అనుచ్ఛేదము క్రింద రాష్ట్రపతిచే చేయబడిన వినియమము అని అర్థము; ఈ పదపరిధియందు సంవిధానము యొక్క 243వ అనుచ్ఛేదము క్రింద రాష్ట్రపతిచే చేయబడిన వినియమము, మరియు ఇండియా ప్రభుత్వ చట్టము, 1870 లేక ఇండియా ప్రభుత్వ చట్టము, 1915 లేక 1919 లేక ఇండియా ప్రభుత్వ చట్టము, 1935 క్రింద కేంద్ర ప్రభుత్వముచే చేయ బడిన వినియమము చేరియుండును;

(51) "నియమము" అనగా ఏదేని అనుశాసనము ద్వారా ఒసగబడిన అధికార మును వినియోగించుచు చేయబడిన నియమము అని అర్థము; ఈ పదపరిధియందు ఏదేని అనుశాసనము క్రింద నియమముగా చేయబడిన వినియమము చేరియుండును;

(52) "అనుసూచి" అనగా ఆ పదమువచ్చునట్టి చట్టము లేక వినియమము నకుగల అనుసూచి అని అర్థము;

(53) "అనుసూచిత జిల్లా" అనగా అనుసూచిత జిల్లాల చట్టము, 1874లో నిర్వచింపబడినట్టి అనుసూచిత జిల్లా అని అర్థము;

(54) "పరిచ్ఛేదము" అనగా ఆ పదమువచ్చునట్టి చట్టము లేక వినియమము యొక్క పరిచ్ఛేదము అని అర్థము;

(55) "ఓడ" అను పదపరిధియందు కేవలము తెడ్లతో మాత్రమే నడుపబడక, నౌకాయానములో ఉపయోగించెడి ప్రతియొక రకపు జలయానము చేరియుండును;

(56) "సంతకముచేయు" అను పదపరిధియందు దాని వ్యాకరణ రూపాం తరములతోను సజాతీయ పదములతోను తన పేరును వ్రాయులేని వ్యక్తి విషయమున "గురుతు వేయు" అనునది దాని వ్యాకరణ రూపాంతరములతోను సజాతీయ పదముల తోను చేరియుండును;

(57) "పుత్రుడు" అను పదపరిధియందు ఎవరి వైయక్తిక శాసనము దత్తతను అనుమతించునో ఆ వ్యక్తి విషయమున దత్తపుత్రుడు చేరియుండును;

(58) "రాజ్యము" అనగా-

(ఏ) సంవిధాన (ఏడవ సవరణ) చట్టము, 1956 యొక్క ప్రారంభమునకు పూర్వపు ఏ కాలము విషయములోనైనను, భాగము 'ఏ' రాజ్యము, భాగము 'బీ' రాజ్యము లేక భాగము 'సీ' రాజ్యము అని అర్థము; మరియు

(బీ) అట్టి ప్రారంభమునకు పిమ్మట ఏ కాలము విషయములోనైనను, సంవిధానమునకుగల ఒకటవ అనుసూచిలో నిర్దిష్టపరచబడిన రాజ్యము అని అర్థము; మరియు ఇందు సంఘ రాజ్యక్షేత్రము చేరియుండును;

(59) "రాజ్య చట్టము" అనగా సంవిధానముద్వారా స్థాపించబడిన లేక కొనసాగించబడిన రాజ్య శాసనమండలిచే చేయబడిన చట్టము అని అర్థము;

(60) "రాజ్య ప్రభుత్వము" అనగా–

(ఏ) సంవిధాన ప్రారంభమునకు పూర్వము చేయబడిన దేని విషయములోనైనను, భాగము 'ఏ' రాజ్యములో, తత్స్థానములో నుండిన ప్రావిన్సుయొక్క ప్రొవిన్షియల్ ప్రభుత్వము అనియు, భాగము 'బీ' రాజ్యములో తత్స్థానములో నుండిన, సంవిలీన- లేక రాజ్యమునందు సంబంధిత తేదీన కార్యపాలక ప్రభుత్వమును నిర్వహించుటకు ప్రాధికృతుడైన ప్రాధికారి, లేక వ్యక్తి అనియు, మరియు భాగము 'సీ' రాజ్యములో కేంద్ర ప్రభుత్వము అనియు అర్థము,

(బీ) సంవిధాన ప్రారంభమునకు పిమ్మట మరియు సంవిధాన (ఏడవ సవరణ) చట్టము, 1956 యొక్క ప్రారంభమునకు పూర్వము చేయబడిన దేని విషయములోనైనను, భాగము 'ఏ' రాజ్యములో గవర్నరు అనియు, భాగము 'బీ' రాజ్యములో రాజప్రముఖ్ అనియు, భాగము 'సీ' రాజ్యములో కేంద్ర ప్రభుత్వము అనియు అర్థము,

(సీ) సంవిధాన (ఏడవ సవరణ) చట్టము, 1956 ప్రారంభమునకు పిమ్మట చేయబడిన లేక చేయబడవలసిన దేని విషయములోనైనను, రాజ్యములో గవర్నరు అనియు, సంఘ రాజ్యక్షేత్రములో కేంద్ర ప్రభుత్వము అనియు అర్థము,

మరియు ఈ పదపరిధియందు సంవిధానముయొక్క 258-ఏ అనుచ్ఛేదము క్రింద భారత ప్రభుత్వమునకు అప్పగింపబడిన కృత్యములకు సంబంధించి, ఆ అనుచ్ఛేదము క్రింద తమకు ఈయబడిన అధికార పరిధిలో వ్యవహరించు కేంద్ర ప్రభుత్వము చేరియుండును;

(61) "ఉపపరిచ్ఛేదము" అనగా ఆ పదము వచ్చునట్టి పరిచ్ఛేదము యొక్క ఉపపరిచ్ఛేదము అని అర్థము;

(62) "ప్రమాణముచేయు" అను పదపరిధియందు, దాని వ్యాకరణ రూపాంతరములతోను సజాతీయ పదములతోను, ప్రమాణము చేయుటకు బదులు ప్రతిజ్ఞ లేక ప్రఖ్యానము చేయుటకు శాసనానుమతిగల వ్యక్తుల విషయములో ప్రతిజ్ఞచేయుట లేక ప్రఖ్యానము చేయుట చేరియుండును;

(62-ఏ) "సంఘ రాజ్యక్షేత్రము" అనగా సంవిధానమునకుగల ఒకటవ అనుసూచిలో నిర్దిష్టపరచబడిన ఏదేని సంఘ రాజ్యక్షేత్రము అని అర్థము; ఈ పదపరిధియందు ఆ అనుసూచిలో నిర్దిష్టపరచబడనట్టి భారత రాజ్యక్షేత్రములో చేరి యున్న ఏదేని ఇతర రాజ్యక్షేత్రము చేరియుండును;

(63) "జలయానము" అను పదపరిధియందు, ఏదేని ఓడ లేక పడవ, లేక నౌకాయానములో ఉపయోగింపబడు ఏదేని ఇతర రకపు జలయానము చేరియుండును;

(64) "వీలునామా" అను పదపరిధియందు క్రోడపత్రము (కోడిసిల్) మరియు స్వచ్ఛందముగా ఆస్తియొక్క మరణానంతర వ్యయనముచేయు ప్రతియొక వ్రాత చేరి యుండును;

(65) "వ్రాత"ను నిర్దేశించు పదములందు, ముద్రణము, శిలాముద్రణము (లితోగ్రఫీ), ఫోటోగ్రఫీ మరియు పదములను దృశ్యరూపమున తెలుపు, లేక వాటి నకలుచేయు ఇతర పద్ధతులు చేరియున్నట్లు అన్వయించుకొనవలెను; మరియు

(66) "సంవత్సరము" అనగా బ్రిటీష్ క్యాలెండరుననుసరించి గణింపబడిన సంవత్సరము అని అర్థము.

4. (1) 3వ పరిచ్ఛేదములోని ఈ క్రింది పదముల, పదబంధముల అనగా, "అఫిడవిట్టు", "బారిస్టరు", "జిల్లా న్యాయాధీశుడు", "తండ్రి"", "స్థిరాస్తి", "కారావాసము", "మేజిస్ట్రేటు", "మాసము", "చరాస్తి", "ప్రమాణము", "వ్యక్తి", "పరిచ్ఛేదము", "పుత్రుడు", "ప్రమాణముచేయు", "వీలునామా" మరియు "సంవత్సరము"ల యొక్క నిర్వచనములు విషయగతమ్మైన లేక, సందర్భగతమ్మైన వైరుధ్యమేదేని ఉన్ననే తప్ప, 1868 జనవరి మూడవ దినము తరువాత చేయబడిన అన్ని కేంద్ర చట్టములకును, 1887 జనవరి పదునాలుగవ దినమున గాని ఆ తరువాత గాని చేయబడిన అన్ని వినియమములకును, కూడ వర్తించును.

పూర్వపు అనుశాసనములకు పైన చెప్పిన నిర్వచనముల వర్తింపు.

(2) సదరు పరిచ్ఛేదములోని ఈ క్రింది పదముల, మరియు పదబంధముల అనగా, "దుష్ప్రేరణచేయు", "అధ్యాయము", "ప్రారంభము", "విత్తీయ సంవత్సరము", "స్థానిక ప్రాధికార సంస్థ", "మాస్టరు", "అపరాధము", "భాగము", "పబ్లికు న్యూసెన్సు", "రిజిస్ట్రీకృత", "అనుసూచి", "ఓడ", "సంతకముచేయు", "ఉపపరిచ్ఛేదము" మరియు "వ్రాత"ల యొక్క నిర్వచనములు విషయగతమ్మైన లేక సందర్భగతమ్మైన వైరుధ్యమేదేని ఉన్ననే తప్ప, 1887 జనవరి పదునాలుగవ దినమునగాని, ఆ తరువాతగాని చేయబడిన అన్ని కేంద్ర చట్టములకును వినియమములకును, కూడ వర్తించును.

4-ఏ. (1) 3వ పరిచ్ఛేదములోని "బ్రిటీషు ఇండియా", "కేంద్ర చట్టము", "కేంద్ర ప్రభుత్వము", "ముఖ్య నియంత్రక రెవిన్యూ ప్రాధికారి", "ముఖ్య రెవిన్యూ ప్రాధికారి", "సంవిధానము", "రాజపత్రము", "ప్రభుత్వము", "ప్రభుత్వ ప్రతిభూతులు (సెక్యూరిటీలు)", "ఉన్నత న్యాయస్థానము", "భారతదేశము", "భారతీయ శాసనము", "ఇండియాలోని దేశీయ రాజ్యము", "విలీన రాజ్య క్షేత్రములు", "అధికారిక రాజపత్రము", "భాగము 'ఏ' రాజ్యము", "భాగము 'బీ' రాజ్యము", "భాగము 'సీ' రాజ్యము", "ప్రొవిన్షియల్ ప్రభుత్వము" "రాజ్యము" మరియు "రాజ్యప్రభుత్వము" అను పదబంధముల యొక్క నిర్వచనములు, విషయగతమ్మైన లేక సందర్భగతమ్మైన వైరుధ్యమేదేని ఉన్ననే తప్ప భారతీయ శాసనములన్నింటికి వర్తించును.

భారతీయ శాసనములకు కొన్ని నిర్వచనముల వర్తింపు.

(2) భారతీయ శాసనము దేనిలోనైనను కేంద్ర ప్రభుత్వపు లేక ఏదేని రాజ్య ప్రభుత్వపు రెవిన్యూలను గూర్చిన నిర్దేశములు ఎట్టి పదములతో చేయబడినను, 1950 ఏప్రిలు మొదటి దినమున మరియు ఆ తేదీ నుండి సందర్భానుసారముగా భారత సంచిత నిధిని, లేక రాజ్య సంచితనిధిని గూర్చి చేసిన నిర్దేశములుగా అన్వయించబడవలెను.

## అన్వయమును గూర్చిన సాధారణ నియమావళి.

5. (1) ఏదేని కేంద్ర చట్టము ఫలానా దినమున అమలులోనికి రావలెనని అభివ్యక్తము చేయబడనియెడల, అప్పుడు, అది,-

అనుశాసనములు అమలులోనికి వచ్చుట.

(ఏ) సంవిధాన ప్రారంభమునకు పూర్వము చేయబడిన కేంద్ర చట్టము విషయములో గవర్నర్ జనరలుయొక్క, మరియు

(బీ) పార్లమెంటు చట్టము విషయములో రాష్ట్రపతియొక్క

అనుమతి పొందిన తేదీన అమలులోనికి వచ్చును.

(2) x x x x x x x x x x

(3) కేంద్ర చట్టమును లేక వినియమమును, దాని ప్రారంభమునకు పూర్వపు దినము ముగిసిన మీదట వెంటనే, అమలులోనికి వచ్చినట్లు, తద్విరుద్ధముగ అభివ్యక్త పరచబడిననే తప్ప, అన్వయించవలెను.

5-ఏ. x x x x x x x x x

రద్దుచేయుట వలన ప్రభావము.

6. ఈ చట్టముగాని ఈ చట్టము ప్రారంభమైన తరువాత చేయబడిన ఏదేని కేంద్ర చట్టముగాని వినియమముగాని, ఇదివరకే చేయబడిన లేక ఇటు పిమ్మట చేయబడు ఏదేని అనుశాసనమును రద్దుచేయునెడల, అపుడు, వేరు ఉద్దేశ్యము కాన్పించిననే తప్ప, ఆ రద్దు-

(ఏ) ఆ రద్దు అమలులోనికి వచ్చు సమయమున, అమలునందులేని లేక అస్తిత్వమునందులేని దేనినిగాని పునరుద్ధరించదు; లేక

(బీ) అట్లు రద్దుచేయబడిన ఏదేని అనుశాసనముయొక్క పూర్వపు అమలుకు లేక ఆ అనుశాసనము క్రింద తగురీతిగ చేయబడిన లేక అనుభవించిన దానికి భంగము కలిగించదు; లేక

(సీ) అట్లు రద్దు చేయబడిన ఏదేని అనుశాసనము క్రింద ఆర్జింపబడిన, ప్రాప్తించిన, లేక గురికాబడిన ఏదేని హక్కుకు, విశేషాధికారమునకు, బాధ్యతకు, లేక దాయిత్వమునకు భంగము కలిగించదు; లేక

(డీ) అట్లు రద్దుచేయబడిన ఏదేని అనుశాసనమును ఉల్లంఘించుచు చేసిన ఏదేని అపరాధము విషయమున గురికాబడిన ఏదేని శాస్తికి, సమపహరణకు లేక శిక్షకు భంగము కలిగించదు; లేక

(ఇ) పైన చెప్పబడినట్లు ఏదేని అట్టి హక్కు, విశేషాధికారము, బాధ్యత, దాయిత్వము, శాస్తి, సమపహరణ లేక శిక్షకు సంబంధించిన ఏదేని దర్యాప్తుకు శాసనిక చర్యకు లేక ప్రత్యుపాయమునకు భంగము కలిగించదు;

మరియు రద్దుచేయు చట్టముగాని వినియమముగాని చేయబడకుండిన ఎట్లో అట్లు ఏదేని అట్టి దర్యాప్తును, శాసనిక చర్యను, లేక ప్రత్యుపాయమును ఆరంభించవచ్చును, కొనసాగించవచ్చును, అమలుపరచవచ్చును; మరియు అట్టి ఏదేని శాస్తి, సమపహరణ లేక శిక్ష విధించబడవచ్చును.

చట్టములోగాని, వినియమములో గాని పాఠమును సవరించు చట్టముయొక్క రద్దు.

6-ఏ. ఏదేని కేంద్ర చట్టము, లేక వినియమముయొక్క పాఠములో ఏదేని విషయమును అభివ్యక్తముగా వదలివేయుట, చొప్పించుట, లేక దానికి బదులు వేరొక విషయమును ఉంచుట ద్వారా దానిని సవరించినట్టి ఏదేని అనుశాసనమును ఈ చట్టము ప్రారంభమైన తరువాత చేయబడిన ఏదేని కేంద్ర చట్టము లేక వినియమము రద్దుచేయునెడల అపుడు వేరు ఉద్దేశము కాన్పించిననే తప్ప, అట్లు రద్దైన అనుశాసనము ద్వారా చేయబడినదియు అట్టి రద్దు సమయమున అమలులోనుండు నదియునగు ఏదేని అట్టి సవరణ కొనసాగుటకు ఆ రద్దు భంగము కలిగించదు.

రద్దైన అనుశాసనముల పునరుద్ధరణ.

7. (1) పూర్ణత: లేక భాగత: రద్దుచేయబడిన ఏదేని అనుశాసనమును, పూర్ణత: లేక భాగత: పునరుద్ధరించు ప్రయోజనముకొరకు ఈ చట్టము ప్రారంభమైన తరువాత చేయబడిన ఏదేని కేంద్ర చట్టమునందుగాని వినియమమునందుగాని అట్టి ప్రయోజనమును తెలుపవలసియుండును.

(2) 1868 జనవరి మూడవ దినము తరువాత చేయబడిన అన్ని కేంద్ర చట్టములకును, 1887 జనవరి పదునాలుగవ దినమున లేక ఆ తరువాత చేయబడిన అన్ని వినియమములకును కూడ ఈ పరిచ్ఛేదము వర్తించును.

8. (1) ఈ చట్టముగాని ఈ చట్టము ప్రారంభమైన తరువాత చేయబడిన ఏదేని కేంద్ర చట్టముగాని వినియమముగాని, పూర్వపు అనుశాసనముయొక్క ఏ నిబంధన నైనను రద్దుచేసి, మార్పుతోగాని మార్పు. లేకుండగాని మరల శాసనముచేయునెడల, అపుడు, ఏదేని ఇతర అనుశాసనములోని లేక, ఏదేని పత్రములోని అట్లు రద్దుచేయ బడిన నిబంధనకుగల నిర్దేశములను, వేరు ఉద్దేశ్యము కాన్పించిననే తప్ప, అట్లు మరల శాసనముచేయబడిన నిబంధనను గూర్చి చేసిన నిర్దేశములుగా అన్వయించవలెను. రద్దుచేయబడిన అనుశాసనములను గూర్చిన నిర్దేశముల అన్వయము.

(2) 1947 ఆగస్టు పదునైదవ దినమునకు పూర్వము, యునైటెడ్ కింగ్‌డమ్ పార్లమెంటుయొక్క ఏదేని చట్టము, పూర్వపు అనుశాసనముయొక్క ఏ నిబంధన నైనను రద్దుచేసి, మార్పుతోగాని మార్పులేకుండగాని మరల శాసనముచేసినయెడల, అపుడు, ఏదేని కేంద్ర చట్టములోని, లేక ఏదేని వినియమములోని, లేక పత్రములోని, అట్లు రద్దు చేయబడిన నిబంధనకుగల నిర్దేశములను, వేరు ఉద్దేశ్యము కాన్పించిననే తప్ప, అట్లు మరల శాసనము చేయబడిన నిబంధనను గూర్చి చేసిన నిర్దేశములుగా అన్వయించవలెను.

9. (1) ఈ చట్టము ప్రారంభమైన తరువాత చేయబడిన ఏదేని కేంద్ర చట్టము లేక వినియమములో, వరుస దినములలోని లేక మరేదేని ఇతర కాలావధిలోని మొదటి దినమును మినహాయించు నిమిత్తము "నుండి" అను పదమును ఉపయోగించిన చాలును; మరియు వరుస దినములలోని లేక మరేదేని ఇతర కాలావధిలోని చివరి దినమును చేర్చు నిమిత్తము "వరకు" అను పదమును ఉపయోగించిన చాలును. కాలావధి ప్రారంభము, మరియు ముగింపు.

(2) 1868 జనవరి మూడవ దినము తరువాత చేయబడిన అన్ని కేంద్ర చట్టములకును, 1887 జనవరి పదునాలుగవ దినమునగాని, ఆ తరువాతగాని చేయబడిన అన్ని వినియమములకును, కూడ ఈ పరిచ్ఛేదము వర్తించును.

10. (1) ఈ చట్టము ప్రారంభమైన తరువాత చేయబడిన ఏదేని కేంద్ర చట్టము, లేక వినియమము ద్వారా, ఏదేని కార్యము, లేక చర్య ఏదేని న్యాయ స్థానములోగాని కార్యాలయములోగాని ఒక నిశ్చిత దినమున, లేక విహిత కాలావధి లోపల చేయుటకు లేక జరుపుటకు ఆదేశించినయెడల లేక అనుమతించినయెడల, ఆ దినమునగాని ఆ విహిత కాలావధియొక్క చివరి దినమునగాని న్యాయస్థానము లేక కార్యా లయము మూయబడినచో, ఆ కార్యము లేక చర్య ఆ న్యాయస్థానము లేక కార్యా లయము ఆ తరువాత తెరువబడు దినమునచేసినచో లేక జరిపినచో, దానిని సకాలములో చేసినట్లు లేక జరిపినట్లుగా భావించవలెను: కాలముయొక్క సంగణన.

అయితే, ఈ పరిచ్ఛేదములోనున్నదేదియు, భారత కాలపరిమితి చట్టము, 1877 వర్తించునట్టి ఏ కార్యమునకుగాని చర్యకుగాని వర్తించదు. 1877లో 15

(2) 1887 జనవరి పదునాలుగవ దినమునగాని ఆ తరువాతగాని చేయబడిన అన్ని కేంద్ర చట్టములకును వినియమములకును కూడ ఈ పరిచ్ఛేదము వర్తించును.

11. ఈ చట్టము ప్రారంభమైన తరువాత చేయబడిన ఏదేని కేంద్ర చట్టము, లేక వినియమము నిమిత్తము ఏదేని దూరమును కొలచుటలో, ఆ దూరమును, వేరు ఉద్దేశ్యము కాన్పించిననే తప్ప, క్షితిజ సమతలముపై సరళరేఖ వెంబడి కొలవ వలెను. దూరముల కొలత.

12. ఇప్పుడు అమలులోనున్న లేక ఇటు పిమ్మట అమలులోనుండగల ఏదేని అనుశాసనము ద్వారా, ఏవేని సరుకుల లేక వాణిజ్య సరుకుల తూకము, కొలత లేక విలువనుబట్టి ఒక నిర్దిష్ట పరిమాణముపై ఏదేని కస్టమ్సు లేక ఎక్సైజు లేక అదే రకపు సుంకమేదైనను విధించదగియున్నయెడల, అపుడు, అంతకుమించిన లేక తక్కువైన పరిమాణములపై అదే రేటుననుసరించి అటువంటి సుంకము విధింపదగి యుండును. అనుశాసనముల లోని సుంకమును ఆనుపాతికముగా విధించుట.

లింగము మరియు సంఖ్య.

13. అన్ని కేంద్ర చట్టములలోను వినియమములలోను విషయగతమైన, లేక సందర్భగతమైన వైరుధ్యమేదేని ఉన్ననే తప్ప,-

(1) పుంలింగ పదములందు స్త్రీలింగము కూడ చేరియున్నట్లు భావింపవలెను;

(2) ఏకవచన పదములందు బహువచనము అట్లే బహువచన పదములందు ఏకవచనము చేరియుండును.

13-ఏ. x x x x x x x x x x

## అధికారములు మరియు కృత్యకారులు (ఫంక్షనరీలు).

ఒసగబడిన అధికారములను ఆయా సమయములందు వినియోగింపవలసియుండుట.

14. (1) ఈ చట్టము ప్రారంభమైన తరువాత చేయబడిన ఏదేని కేంద్ర చట్టము, లేక వినియమము ద్వారా, ఏదేని అధికారము ఒసగబడినయెడల, అప్పుడు, వేరు ఉద్దేశ్యము కాన్పించిననే తప్ప, ఆ అధికారమును ఆయా సమయములందు అవసరమునుబట్టి వినియోగించవచ్చును.

(2) 1887 జనవరి పదునాలుగవ దినమునగాని, ఆ తరువాతగాని చేయబడిన అన్ని కేంద్ర చట్టములకును వినియమములకును కూడ ఈ పరిచ్ఛేదము వర్తించును.

నియమించు అధికారమునందు పదవీరీత్యా నియమించు అధికారము చేరియుండుట.

15. ఏదేని కేంద్ర చట్టము లేక వినియమము ద్వారా ఏదేని పదవిని భర్తీ చేయుటకై, లేక ఏదేని కృత్యమును నిర్వహించుటకై ఏ వ్యక్తినైనను నియమించు అధికారము ఒసగబడినయెడల, అప్పుడు నిబంధనలు వేరువిధముగా అభివ్యక్తము చేయబడిననే తప్ప, అట్టి ఏదేని నియామకము ఈ చట్టము ప్రారంభమైన తరువాత చేసినచో దానిని పేరుతోగాని, పదవీరీత్యాగాని చేయవచ్చును.

నియమించు అధికారమునందు సస్పెండు చేయు, లేక బర్తరఫుచేయు అధికారము చేరియుండుట.

16. ఏదేని కేంద్ర చట్టము లేక వినియమము ద్వారా ఏదేని నియామకమును చేయు అధికారము ఒసగబడినయెడల, అపుడు, వేరు ఉద్దేశ్యము కాన్పించిననే తప్ప,, ఆ నియమించు అధికారమును తత్సమయమున కలిగియున్న ప్రాధికారి స్వయముగా తానేగాని, లేక ఎవరేని ఇతర ప్రాధికారిగాని ఆ అధికారమును వినియోగించి నియమించిన ఏ వ్యక్తినైనను సస్పెండుచేయు, లేక బర్తరఫుచేయు అధికారమును కూడ కలిగి యుండును.

కృత్యకారుల (ఫంక్షనరీల) ప్రతిస్థాపన.

17. (1) ఈ చట్టము ప్రారంభమైన తరువాత చేయబడిన ఏదేని కేంద్ర చట్టము లేక వినియమములో, తత్సమయమున ఏదేని పదవీ కృత్యములను నిర్వహించు ప్రతియొక వ్యక్తికి లేక అట్టి వ్యక్తులందరకు ఏదేని శాసనము వర్తించునని తెలుపు నిమిత్తము, ప్రస్తుతము ఆ కృత్యములను నిర్వహించుచున్న అధికారియొక్క, లేక ఆ కృత్యములను సామాన్యముగా నిర్వహించునట్టి అధికారియొక్క పదవి పేరును పేర్కొనిన చాలును.

(2) 1868 జనవరి మూడవ దినము తరువాత చేయబడిన అన్ని కేంద్ర చట్టములకును, 1887 జనవరి పదునాలుగవ దినమునగాని, ఆ తరువాతగాని చేయబడిన అన్ని వినియమములకును కూడ ఈ పరిచ్ఛేదము వర్తించును.

ఉత్తరాధికారులు.

18. (1) ఈ చట్టము ప్రారంభమైన తరువాత చేయబడిన ఏదేని కేంద్ర చట్టము లేక వినియమములో, ఎవరేని అధికారుల లేక శాశ్వత ఉత్తరాధికారముగల నిగమముల (కార్పొరేషనుల) ఉత్తరాధికారులతో ఏదేని శాసనమునకుగల సంబంధమును తెలుపు నిమిత్తము దానికి ఆ అధికారులతో లేక ఆ నిగమముల (కార్పొరేషనుల)తో గల సంబంధమును తెలిపిన చాలును.

(2) 1868 జనవరి మూడవ దినము తరువాత చేయబడిన అన్ని కేంద్ర చట్టములకును, 1887 జనవరి పదునాలుగవ దినమునగాని, ఆ తరువాతగాని చేయబడిన అన్ని వినియమములకును కూడ ఈ పరిచ్ఛేదము వర్తించును.

కార్యాలయ ముఖ్యాధికారులు, అధీనస్థులు·

19· (1) ఈ చట్టము ప్రారంభమైన తరువాత చేయబడిన ఏదేని కేంద్ర చట్టము లేక వినియమములో ఒక కార్యాలయపు ముఖ్యాధికారికి లేక ఉన్నతాధికారికి సంబంధించిన శాసనము ఆ ఉన్నతాధికారి స్థానే ఆ పదవీ కర్తవ్యములను శాసన సమ్మతముగా నిర్వర్తించుచున్న ఉప (డిప్యూటీ) అధికారులకు లేక అధీనస్థ అధికారులకు వర్తించునని తెల్పు నిమిత్తము ఆ ఉన్నతాధికారి కర్తవ్యములను విహితము చేసిన చాలును·

(2) 1868, జనవరి మూడవ దినము తరువాత చేయబడిన అన్ని కేంద్ర చట్టములకును, 1887 జనవరి పదునాలుగవ దినమునగాని, ఆ తరువాతగాని చేయబడిన అన్ని వినియమములకును, కూడ ఈ పరిచ్ఛేదము వర్తించును·

## అనుశాసనముల క్రింద చేయబడిన ఉత్తరువులు, నియమములు మొదలగు వాటిని గూర్చిన నిబంధనలు·

అనుశాసనముల క్రింద జారీ చేయబడిన అధిసూచనలు మొదలగు వాటి అన్వయము·

20· ఏదేని కేంద్ర చట్టము, లేక వినియమము ద్వారా ఏదేని అధిసూచనను, ఉత్తరువును, పథకమును, నియమమును, ప్రరూపమును లేక ఉపవిధిని జారీచేయు అధికారము ఒసగబడినయెడల, అప్పుడు, ఆ అధిసూచన, ఉత్తరువు, పథకము, నియమము, ప్రరూపము, లేక ఉపవిధి ఈ చట్టము ప్రారంభమైన తరువాత చేయబడినదైనచో, అందు ప్రయోగింపబడిన పదబంధములు, విషయగతమైన, సందర్భగతమైన వైరుధ్యమేదేని ఉన్ననే తప్ప, ఆ అధికారమును ఒసగిన చట్టములో లేక వినియమములో ఆయా పదములకుగల అర్థమునే కలిగియుండును·

అధిసూచనలను, ఉత్తరువులను, నియమములను, లేక ఉపవిధులను జారీచేయు అధికారమునందు వాటిలో ఏదేని చేర్పు, వాటిని సవరించు, మార్పు చేయు, లేక రద్దు చేయు అధికారము చేరియుండుట·

21· ఏదేని కేంద్ర చట్టము లేక వినియమము ద్వారా, అధిసూచనలను ఉత్తరువులను, నియమములను లేక ఉపవిధులను జారీచేయు అధికారము ఒసగబడిన యెడల, అప్పుడు, ఆ అధికారమునందు, తద్విషయమున ఎట్లో అట్లు జారీచేయబడిన ఏవేని అధిసూచనలకు, ఉత్తరువులకు, నియమములకు లేక ఉపవిధులకు చేర్చుటకును వాటిని సవరించుటకును, మార్పుచేయుటకును, లేక రద్దుచేయుటకును అదేరీతిగా మరియు, అదే మంజూరీకినే, (షరతులేవేని ఉన్నయెడల) అవే షరతులకును లోబడి వినియోగించదగు అధికారము చేరియుండును·

అనుశాసనము చేయుటకును, అది ప్రారంభమగుటకును గల మధ్యకాలములో నియమములను, లేక ఉపవిధులను చేయుట మరియు ఉత్తరువులను జారీచేయుట·

22· చేయబడిన వెంటనే అమలులోనికి రాని ఏదేని కేంద్ర చట్టము లేక వినియమము ద్వారా, నియమములను లేక ఉపవిధులను చేయుటకు లేదా ఆ చట్టము లేక వినియమము వర్తించుటను గూర్చిగాని, దాని క్రింద ఏదేని న్యాయస్థానము లేక కార్యాలయము స్థాపించుటను గూర్చిగాని, ఎవరేని న్యాయాధీశుని లేక అధికారిని నియమించుటను గూర్చిగాని, ఆ చట్టము లేక వినియమము క్రింద చేయవలసిన ఏదేని పని ఎవరిచే, లేక ఏ సమయమున, లేక ఏ స్థలమున లేక ఏ రీతిగా, లేక ఎంత ఫీజుకు చేయబడవలెనను దానిని గూర్చిగాని ఉత్తరువులు జారీచేయుటకు అధికారము ఒసగబడినయెడల, అపుడు, ఆ అధికారమును ఆ చట్టము లేక వినియమము చేయబడిన తరువాత ఎప్పుడైనను వినియోగించవచ్చును, కాని అట్లు చేయబడిన, లేక జారీచేయబడిన నియమములు, ఉపవిధులు లేక ఉత్తరువులు ఆ చట్టము లేక వినియమము ప్రారంభమగు వరకు అమలులోనికిరావు·

ముందుగ ప్రచురించిన పిమ్మట నియమములను లేక ఉపవిధులను చేయుటకు వర్తించదగిన నిబంధనలు·

23· ఏదేని కేంద్ర చట్టము లేక వినియమము ద్వారా నియమములు, లేక ఉపవిధులనుచేయు అధికారము ఆ నియమములను లేక ఉపవిధులను ముందుగా ప్రచురించవలెనను షరతులకులోబడి ఈయబడినట్లు తెల్పబడినయెడల, అపుడు, ఈ క్రింది నిబంధనలు వర్తించును, అవేవనగా:–

(1) ఆ నియమములను లేక ఉపవిధులనుచేయు అధికారముగల ప్రాధికారి, వాటిని చేయుటకు ముందు ప్రతిపాదిత నియమముల లేక ఉపవిధుల ముసాయిదాను వాటి ప్రభావమునకు గురికాగల వ్యక్తుల ఎరుక కొరకు ప్రచురించవలెను·

(2) ఆ ప్రచురణను, ఆ ప్రాధికారి సరిపోవునని తలచురీతిగా లేక ముందుగ ప్రచురింపవలెనను షరతునుబట్టి అవసరమగుచో సంబంధిత ప్రభుత్వము విహితము చేయునట్టి రీతిగా చేయవలెను;

(3) ఆ ముసాయిదాతోపాటు, ఆ ముసాయిదా ఏ తేదీన లేక ఏ తేదీ తరువాత పర్యాలోచనలోనికి తీసికొనబడునో ఆ తేదీని నిర్దిష్టపరచుచు ఒక నోటీసును ప్రచురించవలెను;

(4) ఆ నియమములను లేక ఉపవిధులనుచేయు అధికారముగల ప్రాధికారికి ఏ వ్యక్తి నుండియైనను ఆ ముసాయిదాకు సంబంధించి అట్లు నిర్దిష్టపరచబడిన తేదీకి పూర్వము అందినట్టి ఏదేని ఆక్షేపణను లేక సూచనను, ఆ నియమములను లేక ఉపవిధులనుచేయు అధికారముగల ప్రాధికారియు ఆ నియమములు లేక ఉపవిధులు వేరొక ప్రాధికారి మంజూరీతోగాని ఆమోదముతోగాని లేక సహమతితోగాని చేయవలసినవైనచో ఆ ప్రాధికారియు కూడ పర్యాలోచింపవలెను;

(5) నియమములనుగాని ఉపవిధులనుగాని ముందుగా ప్రచురించి చేయు అధికారమును వినియోగించి చేసినట్లు తాత్పర్యమగు నియమమును లేక ఉపవిధిని రాజపత్రములో ప్రచురించుట, ఆ నియమము లేక ఉపవిధి తగురీతిగా చేయబడిన దనుటకు నిశ్చాయకమైన రుజువైయుండును.

రద్దుచేసి మరల శాసనము చేయబడిన అనుశాసనముల క్రింద జారీ చేయబడిన ఉత్తరువులు మొదలగువాటి కొనసాగింపు.

24. ఏదేని కేంద్ర చట్టము లేక వినియమము, ఈ చట్టము ప్రారంభమైన తరువాత రద్దుచేయబడి, మార్పుతోగాని మార్పులేకుండగాని మరల శాసనముచేయబడిన యెడల, అప్పుడు, నిబంధనలు వేరువిధముగా అభివ్యక్తము చేయబడిననే తప్ప, రద్దు చేయబడిన చట్టము లేక వినియమము క్రింద చేయబడిన, లేక జారీచేయబడిన ఏదేని నియామకము, అధిసూచన, ఉత్తరువు, పథకము, నియమము, ప్రరూపము లేక ఉపవిధి, అట్లు మరల శాసనముచేయబడిన నిబంధనల క్రింద చేయబడునట్టి, లేక జారీ చేయబడునట్టి ఏదేని నియామకము, అధిసూచన, ఉత్తరువు, పథకము, నియమము, ప్రరూపము లేక ఉపవిధి ద్వారా అది త్రోసిపుచ్చబడిననే తప్ప, అప్పటి వరకు, అది అట్లు మరల శాసనముచేయబడిన నిబంధనలకు అననుగుణముగా లేనంతమేరకు, అమలులో కొనసాగవలెను, మరియు దానిని అట్లు మరల శాసనముచేయబడిన నిబంధనల క్రింద చేసినట్లుగా లేక జారీచేసినట్లుగా భావించవలెను, మరియు అనుసూచిత జిల్లాల

1874 లో 14

చట్టము, 1874 యొక్క 5వ పరిచ్ఛేదము, లేదా పరిచ్ఛేదము 5-ఏ క్రింద లేదా అటువంటి ఏదేని శాసనము క్రింద అధిసూచన ద్వారా ఏదేని స్థానిక ప్రాంతమునకు విస్తరింపచేయబడినట్టి ఏదేని కేంద్ర చట్టము లేక వినియమము, తరువాతి అధిసూచన ద్వారా అట్టి ప్రాంతము నుండి లేక అందలి ఏదేని భాగము నుండి ఉపసంహరింపబడి ఆ ప్రాంతమునకు లేక భాగమునకు మరల విస్తరింపజేయబడినప్పుడు, ఈ పరిచ్ఛేదపు అర్థములో అట్టి చట్టము లేక వినియమముయొక్క నిబంధనలను ఆ ప్రాంతము లేక భాగములో రద్దుచేసి మరల శాసనము చేసినట్లు భావించవలెను.

## వివిధములు.

జుర్మానాల వసూలు.

1860లో 45

1898 లో 5

25. భారత శిక్షాస్మృతి యొక్క 63 నుండి 70 వరకుగల పరిచ్ఛేదములు మరియు జుర్మానాల వసూలుకై వారంటులను జారీచేయుటకును వాటిని అమలుపరచుటకును సంబంధించి తత్సమయమున అమలునందున్న క్రిమినల్ ప్రక్రియా స్మృతి యొక్క నిబంధనలు ఏ చట్టము, వినియమము, నియమము లేక ఉపవిధి క్రింద నైనను విధింపబడు జుర్మానాలన్నింటికి - తద్విరుద్ధమైన అభివ్యక్త నిబంధన ఆ చట్టము, వినియమము, నియమము లేక ఉపవిధిలో ఉన్ననే తప్ప - వర్తించును.

రెండు లేక అంతకెక్కువ అనుశాసనముల క్రింద శిక్షింపబడదగిన అపరాధములను గూర్చిన

26. ఏదేని కార్యముచేయుట లేక చేయకుండుట, రెండు లేక అంతకెక్కువ అనుశాసనముల క్రింద అపరాధము అగునెడల అప్పుడు, అపరాధి, ఆ రెంటిలో లేక వాటిలో దేనిక్రిందనైనను అభియోగమునకును శిక్షకును పాత్రుడగును కాని ఒకే అపరాధమునకు రెండు సార్లు శిక్షింపబడుటకు పాత్రుడుకాడు.

"తపాల ద్వారా తామీలు" అను దానికి అర్థము.

27. ఈ చట్టము ప్రారంభమైన తరువాత చేయబడిన ఏదేని కేంద్ర చట్టము లేక వినియమము, ఏదేని దస్తావేజును తపాల ద్వారా తామీలుచేయు అధికారమునొసగు నెడల లేక అపేక్షించునెడల, "తామీలుచేయు" అను పదబంధమును ప్రయోగించినను "ఇమ్ము", "పంపు" అను పదబంధముల రెంటిలో ఒక దానిని గాని, లేక ఏదేని ఇతర పదబంధమునుగాని ప్రయోగించినను, అప్పుడు, వేరు ఉద్దేశము కాన్పించిననే తప్ప, ఆ దస్తావేజుగల జాబును సరియైన చిరునామా వ్రాసి ముందుగా చెల్లించి, రిజిస్టరు తపాల ద్వారా పంపినచో అది తామీలు చేయబడినట్లు భావించవలెను, మరియు, తద్విరుద్ధముగ రుజువుచేయబడిననే తప్ప ఆ జాబు తపాల ద్వారా మామూలుగా అంద జేయబడియుండు సమయమున దాని తామీలు జరిగినట్లుగ భావించవలెను.

అనుశాసనములను పేర్కొనుట.

28. (1) ఏదేని కేంద్ర చట్టము లేక వినియమములోగాని, మరియు అట్టి ఏదేని చట్టము లేక వినియమము క్రింద లేక దానిని నిర్దేశించి చేయబడిన ఏదేని నియమము, ఉపవిధి, పత్రము లేక దస్తావేజులోగాని ఏ అనుశాసనమునైనను, దాని నామముతో లేక సంగ్రహనామము (ఏదేని ఉన్నయెడల) దానితో నిర్దేశించిగాని, దాని సంవత్సరము మరియు సంఖ్యతో నిర్దేశించిగాని పేర్కొనవచ్చును; ఒక అనుశాసనములోని ఏదేని నిబంధనను, ఆ నిబంధనను కలిగియున్న అనుశాసనములోని పరిచ్ఛేదము లేక ఉపపరిచ్ఛేదమును నిర్దేశించి పేర్కొనవచ్చును.

(2) ఈ చట్టములోను, ఈ చట్టము ప్రారంభమైన తరువాత చేయబడిన ఏదేని కేంద్ర చట్టము లేక వినియమములోను వేరొక అనుశాసనములోని ఏదేని భాగమును వర్ణించినపుడు, లేక పేర్కొనినపుడు, అందు వేరు ఉద్దేశ్యము కాన్పించిననే తప్ప, అవర్ణించిన దానిలో లేక పేర్కొనిన దానిలో చేరియున్న భాగము ఏది మొదలు కొని మరియు దేనితో అంతమగునట్లు తెలుపబడినదో లేక నిర్దేశింపబడినదో ఆ పదము, పరిచ్ఛేదము లేక ఇతర భాగము, చేరియున్నట్లుగా అన్వయింపవలెను.

పూర్వ అనుశాసనముల, నియమముల, మరియు ఉపవిధుల వ్యావృత్తి.

29. ఈ చట్టము ప్రారంభమయిన తరువాత చేయబడిన చట్టముల, వినియ మముల, నియమముల, లేక ఉపవిధుల అన్వయమును గురించిన ఈ చట్టపు నిబంధనలు ఈ చట్ట ప్రారంభమునకు పూర్వము చేయబడిన ఏదేని చట్టము, వినియమము, నియమము లేక ఉపవిధియొక్క అన్వయమును,-ఆ చట్టము, వినియ మము, నియమము, లేక ఉపవిధి ఈ చట్టము ప్రారంభమైన తరువాత చేయబడిన చట్టము, వినియమము, నియమము, లేక ఉపవిధి ద్వారా కొనసాగింపబడినను, లేక సవరింపబడినను-ప్రభావితము చేయవు.

అధ్యాదేశములకు చట్టముయొక్క వర్తింపు.
24 మరియు 25 విక్ట., సి. 67.
5 మరియు 6 జిఇఓ.5, సి. 61,
26 జిఇఓ.5, సి.పాచ్.2.

30. ఈ చట్టములో 5వ పరిచ్ఛేదములో తప్ప ఎచట వచ్చినను 'కేంద్ర చట్టము' అను పదబంధపరిధియందును, మరియు 3వ పరిచ్ఛేదము యొక్క ఖండములు (9), (13), (25), (40), (43), (52) మరియు (54)లలోను, 25వ పరిచ్ఛేదము లోను గల "చట్టము" అను పదపరిధియందును, ఇండియన్ కౌన్సిళ్ల చట్టము, 1861 యొక్క 23వ పరిచ్ఛేదము క్రిందగాని, ఇండియా ప్రభుత్వ చట్టము, 1915 యొక్క 72వ పరిచ్ఛేదము క్రిందగాని, ఇండియా ప్రభుత్వ చట్టము, 1935 యొక్క 42వ పరిచ్ఛేదము క్రిందగాని, గవర్నర్ జనరలుచే చేయబడి, ప్రఖ్యాపన చేయబడిన అధ్యాదేశము, మరియు సంవిధానముయొక్క 123వ అనుచ్ఛేదము క్రింద రాష్ట్రపతిచే ప్రఖ్యాపన చేయబడిన అధ్యాదేశము చేరియున్నట్లు భావించవలెను.

30-ఏ. x x x x x x x x x x

31. x x x x x x x x x x

అనుసూచి – x x x x x x x x x x